క్లుప్తంగా

31న ఓదెల మల్లన్న సన్నిధిలో వేలం

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో ఈనెల 31న ఉదయం 10 గంటలకు వేలంపాటలు జరుగుతాయని ఆలయ ఈవో బి.సదయ్య సోమవారం తెలిపారు. తలనీలాలు పోగు చేయడం, కిరాణం, పూజాసామాను, ప్యాలాలు, పుట్నాలు, వంటచెరుకు, కూల్‌డ్రింక్స్, పూలు, పూలదండలు, టెంకాయ ముక్కలు పోగు చేసి అమ్మడం, తల్లి ఆరాధన లైసెన్స్ హక్కు, వాహనాల పార్కింగ్ వేలంపాటలు జరుగుతాయన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన



మాట్లాడుతున్న షీటీం సభ్యురాలు

ధర్మారం: నందిమేడారం గురుకుల విద్యాలయంలో సోమవారం షీటీం పోలీసులు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. షీటీం సభ్యురాలు స్నేహలత మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ యుగేందర్, లక్ష్మి, ఉపాధ్యాయులు, షీటీం సభ్యులు పాల్గొన్నారు.

విద్యా కోర్సులపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కిషోర్‌బాబు

ముత్తారం: ధర్యపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సోమవారం కెరీర్ గైడెన్స్‌పై సంస్థ ప్రతినిధి కోట కిషోర్‌బాబు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ కెరీర్ ఎంచుకునేందుకు సైకో మెట్రిక్ టెస్ట్ నిర్వహించారు. పదోతరగతి తర్వాత ఎంచుకునే విద్యా కోర్సులపై వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. డిజిటల్ రిసోర్స్, చాట్‌బోట్ నంబర్, హెల్ప్‌లైన్, వెబ్‌సైట్ కెరీర్‌లపై వివరించారు. ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటస్వామిపై వివక్ష తగదు



మాట్లాడుతున్న రవీందర్

మంథని: కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి(కాకా) వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తే.. మంథనిలో మాత్రం కాంగ్రెస్ నాయకులు అవమానించారని మాల సంఘం నాయకుడు కొండ రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మంథనిలో నిలువెత్తు విగ్రహమున్నా.. చీకటి గదిలో ఆయన వర్ధంతి నిర్వహించడం బాధాకరమన్నారు. ఎరుకల రవి, బండారి సమ్మయ్య, అప్పల పోచం, గడిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



రవికుమార్

పెద్దపల్లిరూరల్: జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను సోమవారం ఎడిటర్లు బాలసాని వెంకటేశం, మల్లెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో చిన్న పత్రికల ఎడిటర్లు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చించారు. సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉండాలని సమావేశంలో తీర్మానించారు. పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేగొండ రవికుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎన్‌డీ తివారి, కోశాధికారిగా బొల్లం వేణు, ప్రచార కార్యదర్శిగా పల్లె శాంతిరాజ్, సభ్యులుగా మల్లెబోయిన శ్రీనివాస్, బాలసాని వెంకటేశం ఎన్నికయ్యారు.

బాధిత కుటుంబానికి చేయూత

రామగిరి: ఆదివారంపేట గ్రామానికి చెందిన కన్నూరి బాణయ్య కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతుండగా.. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైదం వరప్రసాద్ పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3వేలు అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మైదం బుచ్చయ్య, నాయకులు అట్టె తిరుపతిరెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, కుర్రె కొంరయ్య, గొడిశెల సంతోష్, కన్నూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

రేపటి నుంచి సీపీయూఎస్‌ఐ వారోత్సవాలు

సుల్తానాబాద్: వివిధ ఎన్‌కౌంటర్లలో అమరులైన వారి స్మారకార్థం ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామని సీపీయూఎస్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేశ్ తెలిపారు. వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి

- 150 ఎకరాల్లో సాగు
- మరో 150 ఎకరాల్లో సాగుకు డీడీల చెల్లింపులు
- తక్కువ పెట్టబడి, పనిభారం.. అధిక లాభాలు
- అంతర పంటలతో అదనపు ఆదాయం



ఎలిగేడు మండలంలో ఆయిల్‌పామ్ సాగులో మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

ఎలిగేడు: వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకనుగుణంగా రైతులు ముందుచూపుతో పంటలను సాగు చేస్తున్నారు. ఎలిగేడు మండలం పూర్తిగా ఎస్సారెస్పీ ఆయకట్టు కావడం, సమృద్ధిగా నీటి వనరులుండడం, పూర్తిగా వరి పంటలను సాగు చేసే ప్రాంతమైనా రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించి సాగు చేస్తున్నారు. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడాలని పేర్కొంటుండటం, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ పెట్టుబడి, పనిభారంతోపాటు అంతర పంటలను వేసుకోవచ్చని రైతులకు వివరిస్తుండటంతో.. ఎలిగేడు మండల రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు.

ఆయిల్‌పామ్ సాగు ప్రారంభం

మొదటగా శివపల్లి గ్రామానికి చెందిన జూనేని శ్యాం సుందర్‌రావు 2022 సంవత్సరంలో 2.20ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేసి ప్రారంభించడంతో.. శివపల్లి, లాలపల్లి, ముప్పిరితోట, బుర్హాన్‌మియాపేట, సుల్తాన్‌పూర్, నర్సాపూర్ గ్రామాల్లో నేటి వరకు 150 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేసి మొక్కలను నాటారు. అందులో లాలపల్లిలోనే దాదాపు 40 ఎకరాలు సాగు చేశారు. మరో 150 ఎకరాల్లో సాగు చేసేందుకు డీడీలు చెల్లించారు.

సబ్సిడీపై మొక్కలు

ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ఆయిల్‌పామ్ మొక్క ధర రూ.213 కాగా.. సబ్సిడీ పోను రైతులు చెల్లించేది రూ.20 మాత్రమే. ఒక ఎకరాకు 57 మొక్కలు కాగా.. రైతు కేవలం రూ.1,140 చెల్లిస్తే, ప్రభుత్వం రూ.11,001 చెల్లిస్తుంది.

మొక్కల సంరక్షణకు..

ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన నుంచి మొదటగా నాలుగేళ్ల వరకు ఎకరాకు రూ.4,200 చొప్పున మొక్కల సంరక్షణకు ప్రభుత్వం ఇవ్వనుంది. ఆయిల్‌పామ్ సాగుపై డ్రిప్ ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీపై, 5 ఎకరాల్లోపు రైతులకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్‌లను అందజేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

దిగుబడి ఇలా..

ఆయిల్‌పామ్ సాగు చేసి మొక్కలు నాటిన తర్వాత 4వ సంవత్సరం నుంచి కాతకు వస్తుంది. 30 ఏళ్ల వరకు దిగుబడి ఇస్తుంది. 4వ ఏటా 6 నుంచి 7 టన్నుల వరకు దిగుబడి రానుంది. ఏడాదికి దాదాపుగా 14 టన్నుల దిగుబడి ఇస్తుందని, ఒక టన్నుకు ధర రూ.20,400 కాగా.. పెట్టుబడి పోను ఏడాదికి రూ.2లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

ఆయిల్‌పామ్ సాగులో అంతర పంటలుగా పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పెసర, బబ్బెర, కూరగాయలు తదితర పంటలను సాగు చేసుకుంటే రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుంది.

తక్కువ పెట్టుబడి..



వరి సాగు కన్న తక్కువ పెట్టుబడి, తక్కువ పనిభారం ఉండి అధిక లాభాలను పొందొచ్చు. ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి. ఆసక్తి గల రైతులు పూర్తి వివరాల కోసం ఎలిగేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో సంప్రదించాలి.

– ఎం.ఉమాపతి, ఎలిగేడు మండల వ్యవసాయ అధికారి

ఆయిల్‌పామ్ సాగుతో మేలు



వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగుకు సబ్సిడీలిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తే మేలు జరగడంతోపాటు ఆర్థికంగా బలోపేతం కావచ్చు.

– మహేశ్, పెద్దపల్లి డివిజన్ హార్టికల్చర్ అధికారి

నాలుగెకరాల్లో సాగు



అధికారుల సలహాలు, సూచనలతో 4 ఎకరాల్లో ఏడాది క్రితమే ఆయిల్‌పామ్ పంటను సాగు చేశా. అందులో అంతర పంటగా సోరకాయను సాగు చేస్తే అదనపు ఆదాయం సమకూరుతుంది.

– గోపు విజయభాస్కర్‌రెడ్డి, రైతు, నర్సాపూర్

రైతుల సంక్షేమమే ధ్యేయం



పెద్దపల్లిరూరల్: రైతులను సత్కరించిన మార్కెట్ చైర్‌పర్సన్ స్వరూప తదితరులు



పెద్దాపూర్‌లో రైతును సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెద్దపల్లిరూరల్: సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని మార్కెట్ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప అన్నారు. పెద్దపల్లి మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం రైతు దినోత్సవం జరుపుకున్నారు. ఏడీఏ శ్రీనాథ్, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, అడ్తి వ్యాపారులు తదితరులున్నారు.

జూలపల్లి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పథకాలు అమలు చేసిన ఘనత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంకెన్ల లక్ష్మణ్ అన్నారు. పెద్దాపూర్‌లో సోమవారం అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని 20 మంది రైతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మాజీ అధ్యక్షుడు కొండపల్లి కృష్ణమూర్తి, రైతులు కల్లెపెల్లి అంజయ్య, గుండు చంద్రమౌళి, తోట వెంకటయ్య, సంతోష్, శ్రీనివాస్, బాలకృష్ణ, పెసరు రాజేశం తదితరులు పాల్గొన్నారు.

మంథని: రైతు లేనిదే రాజ్యం లేదని, రైతే దేశానికి వెన్నుముక అని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంథని సింగిల్‌విండో కార్యాలయంలో రైతులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తంరెడ్డి, గుండా పాపారావు, నరేడ్ల ఓదెలు, పెంటరీ రవికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. సంఘం డైరెక్టర్లు లెక్కల కిషన్‌రెడ్డి, దేవళ్ల విజయ్‌కుమార్, నాయకులు బెజ్జంకి డిగంబర్, గణేశ్, మంథని శ్రీనివాస్, కాసిపేట బాపు, ఆర్ల నారాయణ పాల్గొన్నారు.

ధర్మారం: జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన రైతులను సోమవారం లయన్స్ క్లబ్ ధర్మారం అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు. క్లబ్ రీజియన్ సెక్రటరీ మునిందర్‌రెడ్డి, సెక్రటరీ ముజాహిద్, కట్ట రమేశ్, నాడేం శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

సుల్తానాబాద్: స్థానిక అల్ఫోర్స్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు సోమవారం పొలం బాట పట్టారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మహిళా రైతులతో కేక్ కట్ చేయించారు. మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాలన్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, మహిళా రైతులు బండ మాధవి, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకుర్తి: బసంత్‌నగర్ ఇండియా మిషన్ సెకండరీ పాఠశాల విద్యార్థులు సోమవారం పొలం బాట పట్టారు. ఈసాలతక్కళ్ళపల్లిలోని ఓ రైతు పొలంలో విద్యార్థులు కూలీలతో కలిసి వరి నాట్లు వేశారు. దేశానికి వెన్నుముక లాంటి రైతు రాజు అని, దేశానికి అన్నం పెట్టే రైతుల రుణం తీర్చుకోలేనిదని లయన్ సోమారపు లావణ్య అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ఆధ్వర్యంలో ఈసాల తక్కళ్ళపల్లి గ్రామంలో రైతులను సన్మానించారు. లయన్ ప్రెసిడెంట్ గాలి సునీత, లయన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: కల్వచర్ల గ్రామానికి చెందిన రైతు వేముల వెంకటేశ్వర్లును సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ రాజిరెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ సన్మానించారు. పది సంవత్సరాలుగా కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక సహకారంతో వివిధ పంటల్లో కొత్త రకాలు, సంకరాలను సాగు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ మంచి దిగుబడులు పొందుతూ మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న వేముల వెంకటేశ్వర్లును కృషి విజ్ఞాన కేంద్రం వారు మిలీనియం ఫార్మర్ ఆఫ్ ది ఇయర్‌కు నామినేట్ చేశారు. ఇందులో భాగంగా జాతీయ రైతు దినోత్సవంతోపాటు కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మానం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, విశ్వవిద్యాలయ యూనివర్సిటీ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి



డీపీవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ సంఘ నాయకులు రవీందర్, జ్యోతి, ఖాజా డిమాండ్ చేశారు. సోమవారం డీపీవో వీర బుచ్చయ్యను కలిసి వినతిపత్రం అందించారు. పంచాయతీ కార్మిక సంఘ, ఉద్యోగ జేఏసీ నాయకులతో ప్రభుత్వం చర్చించాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈనెల 27, 28ల్లో టోకెన్ సమ్మెకు దిగుతామన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ఎండీ

ధర్మారం: మండల కేంద్రంలోని సాయిమణికంఠ హైస్కూల్ విద్యార్థులు సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చగా.. పాఠశాల కరస్పాండెంట్ జైన సురేశ్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి విద్యార్థులను అభినందించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో అరుణ్, రిత్విక, హర్షిణి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు సాయికుమార్, అశ్విని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు మెమొంటోలతోపాటు సర్టిఫికెట్లు అందించారు.

విద్యార్థులకు అభినందన

సుల్తానాబాద్: స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన సీఎం కప్ టేబుల్ టెన్నిస్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, అథ్లెటిక్స్ తదితర పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని సోమవారం పాఠశాల ఆవరణలో చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు పునాది అంగన్‌వాడీ కేంద్రాలు



జ్యోతినగర్: అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు చక్కటి పునాదులని రామగుండం సీడీపీవో అలేఖ్య అన్నారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం పరిధిలోని న్యూపీకే రామయ్యకాలనీ, ఇందిరమ్మకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సీమంతం, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి, టీచర్ భూలక్ష్మి, సరిత, మహిళలు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

సుల్తానాబాద్: మహిళా కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు కోరారు. సుల్తానాబాద్ రైస్ మిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులకు సోమవారం ఆయన డిమాండ్ నోటీసు అందజేశారు.

చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యం



పనులు పరిశీలిస్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: చివరి భూములకు సాగునీరందించడమే ఎమ్మెల్యే విజయరమణారావు లక్ష్యమని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ అన్నారు. డీ83 ఉప కాలువతో చెరువులు, కుంటలు నింపేందుకు గాను కాలువల్లో జేసీబీతో పూడికతీత పనులు చేపట్టగా.. సోమవారం మాజీ ఎంపీపీ పరిశీలించారు. చివరి ప్రాంతాలైన మంగపేట, కూనారం, ఇదులాపూర్, వెన్నంపల్లి, జాఫర్‌ఖాన్‌పేట రైతులకు సాగునీరందించేందుకు పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. సదయ్య, కలిమొద్దీన్, సునీల్‌రావు రమేశ్, రవి, మొండయ్య, రైతులున్నారు.

ఆలయంలో వైభవంగా వ్రతం



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సమాయి సేవాసమితి ఆవరణలోని సాయి ఆలయంలో అర్చకుడు పెండోట వేణుగోపాల్ శాస్త్రోక్తంగా సామూహిక ప్రధాన ఆనఘాష్టమి వ్రతాన్ని సోమవారం నిర్వహించారు. రాందాసు, పేరం రమేశ్‌బాబు, బయ్యప్ప అశోక్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్: పట్టణంలోని ఎంపీడీవో క్వార్టర్స్ చెట్లతో నిండిపోయిందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో వ్యవసాయ కార్యాలయానికి ఉపయోగించిన క్వార్టర్స్ శిథిలావస్థకు చేరడంతోపాటు ప్రత్యేక కార్యాలయం కేటాయించడంతో అధికారులు ఇది వదిలి అందులోకి వెళ్లారు. దీంతో అప్పటి నుంచి ఖాళీగా ఉండడంతో పలు రకాల పిచ్చిమొక్కలు పెరిగి నిర్మానుష్యంగా మారింది. ఆక్రమణలకు గురయ్యే అవకాశముందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
దివ్యదర్శన్‌రావు, ఎంపీడీవో, సుల్తానాబాద్, సెల్ నంబర్: 9989930739

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

స్టాల్స్ పరిశీలించిన జీఎంలు



స్టాల్స్ పరిశీలిస్తున్న ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు

రామగిరి: సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సోమవారం సెంటినరికాలనీ రాణిరుద్రమదేవి క్రీడాప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు జీఎం కార్యాలయంలో సింగరేణి పతాకాన్ని ఎగరేసి ప్రారంభించారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఉత్తమ ఉద్యోగులు, సేవా సభ్యులను సన్మానించారు.

అలరించిన సాంస్కృతిక వేడుకలు

సెంటినరికాలనీ రాణిరుద్రమదేవి స్టేడియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక వేడుకలు అలరించాయి. జీఎంలు కేక్ కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. బహుమతులను ప్రదానం చేశారు. సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి, కొప్పుల విజయలక్ష్మి, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు కృప అందరిపై ఉండాలి



కేక్ కట్ చేస్తున్న ఆర్జీ–2 జీఎం వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ: ఏసుక్రీస్తు కృప అందరిపై ఉండాలని ఆర్జీ–2 జీఎం వెంకటయ్య అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్ కలాం స్టేడియంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఇతర సింగరేణి అధికారులు, క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆర్జీ–2 ఎస్‌ఓటు జీఎం రాముడు, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ రాజు, ఏఐటీయూసీ నాయకులు రాజారత్నం, శాంసన్, భాస్కర్, రామారావు, రవికుమార్, మహేందర్, శ్రీనివాస్, రాయమల్లు, రవీందర్, జాన్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను గౌరవించని బీజేపీ, కాంగ్రెస్



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మంథని: అంబేడ్కర్‌ను కాంగ్రెస్, బీజేపీ ఏనాడూ గౌరవించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అంబేడ్కర్ గురించి మాట్లాడిన తీరును ఖండిస్తూ మంథనిలోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, అరెపల్లి కుమార్, కనవేన శ్రీనివాస్, రాజుగౌడ్ తదితరులున్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అశోక్, శారద, లింగయ్య, ధర్మేందర్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

రామగిరి: సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్తమ ఉద్యోగులను సోమవారం ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు శాలువా కప్పి సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల నుంచి 8 మంది ఎంపికయ్యారు. సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి, కొప్పుల విజయలక్ష్మి పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తుల శోభాయాత్ర

సుల్తానాబాద్: అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వాములు, భక్తులు సోమవారం పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. నీరుకుల్ల రోడ్డు, ఎంపీడీవో కార్యాలయం, కాల్వశ్రీరాంపూర్ రోడ్డు, పోలీస్‌స్టేషన్ నుంచి పాత జెండా వరకు భక్తులు నత్యాలు, భజనలతో శోభాయాత్ర నిర్వహించారు .అనంతరం అయ్యప్ప ఆలయంలో గణపతి హోమం జరిపారు. పూజారి ప్రదీప్ కుమార్, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మంథని: అయ్యప్పస్వామి దేవాలయంలో మహాపడిపూజ, అగ్ని గుండాల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. కేరళకు చెందిన సంజీవ్ నంబూద్రి గురుస్వామి, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.